# బ్రతుకు తెలిసిన వాడు

రచన : శ్రీ బి. వి. పట్నాయక్

[గతసంచిక తరువాయి]

డ్రైవర్ గౌరవంతో 'సార్ ఆ విపరవ వున్నారండి కండక్టరు' అయితే పిలుచుకురా అన్నాడు అక్కడున్న క్లీనర్‌తో వెంటనే గాబరాతో క్లీనరు కండక్టర్‌ని పిల్చాడు, కండక్టర్ రిజర్వుడు సీటులో కూర్చున్న వ్యక్తిని చూడగానే వళ్లంతా చమట పట్టేసింది.

అది అసలే ప్రయివేట్ బస్సు లోడ్ ఎక్కువ వుండడం కారణం కండక్టర్ గౌరవంతో 'సార్ ఏటి సెలవు అన్నాడు'.

మరేమీ లేదుగాని ఈ మధ్యన బస్సులోడ్ వుంటుంది అని గుర్తు చెయ్యమన్నారు మా గురువుగారు అన్నాడు ఆ వ్యక్తి.

సరే అది కాదులే మీ బస్సు ఎలా లోడ్‌లో వున్నా మాకేం గాని పండగ దగ్గర గొవస్తుం దని గుర్తుచెయ్య మన్నారు. సరే మీ ఇష్టం అన్నాడు ఆవ్యక్తి సార్ నేను మర్చిపోయానండి ఈ రోజే గురువుగారి దర్శనం చేసుకొని సొమ్ము ముట్ట చెప్పాలనుకున్నా గాని లేటయింది.

మరేమనుకోవద్దని చెప్పండి ఆండాల్ ఈ 500 వుంచమనండి అని అన్నాడు. కండక్టర్ సరిగ్గా కాలేజి దగ్గరున్న కిల్లీషాపు దగ్గర బస్సాగింది. దిగవల్సిన వాళ్లంతా దిగారు కాని కండక్టరు రిజర్వుడు సీటులో కూర్చున్న వ్యక్తి కిల్లీ షాపుకెళ్ళి నాలుగు అరటిపళ్లు ఒక డ్రింకు పుచ్చుకున్నాడు. బస్సు కండక్టరు టాటా చెప్పాడు ఆ వ్యక్తికి. ఆ రిజర్వుడు సీటులో కూర్చున్న వ్యక్తి నిరుద్యోగి అని నాకు చాలా వరకు అనుమానముంది కాని నాకు కాలేజికి టైం అవ్వడం వల్ల నేను కాలేజికి దారి తీసాను. కాని ఆ వ్యక్తి కాలేజి ప్రక్కనున్న తాలూకా ఆఫీసులో ఇంటర్వ్యూకు వెళ్తున్నాడని తెలిసింది.

* * *

మరో ఐదు రోజులు గడిచాయి. నేనక్కడ బస్సులో నా సీటు ప్రక్క మున్న రిజర్వుడు సీటులో కూర్చున్న వ్యక్తే కూర్చున్నాడు. కండక్టరు టిక్కట్లు వసూలు చేస్తు నాదగ్గర కొచ్చాడు నాడబ్బు నేనిచ్చాక నా ప్రక్కనున్న వ్యక్తిని చూసి సార్ గురువుగారే మేన అన్నారండి ఆ 500 చాలదన్నారా! సరిపోయిందన్నారా? అని ఆతృతగా అడిగాడు కండక్టర్. కండక్టర్ ముఖాము చూసే సరికి జాలివేసింది ఆ వ్యక్తికి.

నన్ను క్షమించ వయ్యా విన్న నేను రిజర్వుడు సీటులో పైలు పట్టుకున్నంత మాత్రన నువ్వు సెక్రటరీ అనుకున్నావు కాని నేను మాత్రం మొన్నటి వరకు ఒక నిరుద్యోగినే.

ఆ రోజే నాకు ఇంటర్వ్యూ.

నాకు ఉద్యోగం దొరకాలంటె డబ్బు కావాలి నాదగ్గర అంతడబ్బులేదు ఆ డబ్బు గురించి ఇంత నాటక మాడేను ఇదిగో నీ 500 రూపాయాలు నేనేం సెక్రటరీని కాను ఇప్పుడు మాత్రం నీ వలన ఉద్యోగం చేస్తున్నాను.

ఆ 500 రూపాయాలు లంచమిచ్చాను. ఈ ఉద్యోగం వున్నధీమాతో ఒక ఆసామి తన పనిచేసిపెట్టమని వెయ్యిరూపాయి లిచ్చాడు అన్నాడు ఆ వ్యక్తి. ఆ వ్యక్తి మాటలు విన్న కండక్టర్ ఆశ్చర్యముతో తను ఒక వ్యక్తికి ఉద్యోగమిచ్చానని సంతృప్తి చెందాడు.

ఆ మాటలు వింటున్న నేను ఆశ్చర్య పోయాను కాని నేను ఆ వ్యక్తిని నిరుద్యోగి అన్నమాట నిజమైంది.

(సంపూర్ణం)